

ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ జిల్లా కమిటీ ఎన్నిక


కరీంనగర్ టౌన్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ జిల్లా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా సైన్స్ మ్యూజియంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా అమరిశెట్టి దామోదర్, ప్రధాన కార్యదర్శిగా వడ్నాల రామ్‌కిరణ్, కోశాధికారిగా బొద్దుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శంకర్, శ్రీవాణి, భుజన్ చందర్, తిరుపతి, జాయింట్ సెక్రెటరీలుగా రామానుజన్, దేవదాస్, లింగయ్య, ఝాన్సీ అకడమిక్ కౌన్సిలర్‌గా బి ఓదెలు కుమార్‌ను ఎన్నుకున్నారు. ప్రతి మండలానికి ఒకరిని బాధ్యులుగా నియమించుకున్నారు. కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి సీహెచ్ జయపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సైన్స్ ఉపాధ్యాయులందరూ ప్రయోగశాలలను పూర్తి స్థాయిలో వినియోగించి విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు ప్లానింగ్ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఫుట్‌పాత్‌పై ఆక్రమణలను తొలగించాలి'

కరీంనగర్ టౌన్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ఆదివారం కమిషనర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న సమీకృత మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఫుట్‌పాత్ ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులతో చర్చించారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేసే వారిపై, ఫుట్‌పాత్‌లను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.



క్రీడల హబ్‌గా జిల్లా



- అభివృద్ధి పథంలో జిల్లా క్రీడారంగం
- జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల నిర్వహణ
- పలు క్రీడాంశాల్లో చాంపియన్లుగా జిల్లా జట్లు

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా క్రీడల హబ్‌గా ఎదిగింది. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభను చాటారు. జిల్లా కేంద్రంలో రెండు జాతీయస్థాయి కరాటే పోటీలను నిర్వహించారు. పలు రాష్ట్రస్థాయి క్రీడల్లో జిల్లా జట్లు విశేష ప్రతిభచాటి రాష్ట్ర చాంపియన్లుగా నిలిచారు. జిల్లాకు చెందిన కట్ట శ్రీవల్లి బీసీసీఐ నిర్వహించిన జాతీయస్థాయి వన్డే పోటీలకు జిల్లా నుంచి మొట్ట మొదటిసారిగా ఎంపికైన హైదరాబాద్ క్రికెట్ జట్టు నుంచి పాల్గొంది. జాతీయ కరాటే పోటీలను నిర్వహించి జిల్లా జాతీయ క్రీడా రంగంలో ఒక మైలురాయిగా నిలిచింది.

జాతీయస్థాయి క్రీడలకు వేదికగా...

ఈ సంవత్సరం జిల్లా కేంద్రంలో రెండు జాతీయ స్థాయి కరాటే పోటీలను ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 4వ తేదీన జిల్లా కేంద్రంలోని రాజశ్రీ గార్డెన్స్‌లో గౌరు నారాయణరెడ్డి మెమోరియల్ జాతీయస్థాయి కరాటే పోటీలను నిర్వహించారు. అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డో ఇండియా అకాడమీ ఆధ్వర్యంలో కృష్ణంరాజు మెమోరియల్ జాతీయస్థాయి కరాటే పోటీలను నవంబరు 22, 23, 24 తేదీల్లో నిర్వహించారు. సినీ నటుడు సుమన్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

రాష్ట్రస్థాయి చాంపియన్లుగా..

మే 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో జిల్లా జట్లు ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించాయి. నవంబరు 15, 16, 17 తేదీల్లో ఖమ్మంలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-14 అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా జట్లు ఓవరాల్ చాంపియన్ షిప్‌ను సాధించాయి. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో నవంబరు 16, 17, 18 తేదీల్లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-17 సెపక్ తక్రా పోటీల్లో జిల్లా బాలబాలికల జట్లు రాష్ట్ర చాంపియన్లుగా నిలిచాయి. నవంబరు 8, 9, 10 తేదీల్లో జిల్లా విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ట్రాన్స్‌కో, డిస్కంలో ఇంటర్ సర్కిల్ టేబుల్ టెన్నిస్, బాస్కెట్‌బాల్ పోటీల్లో కరీంనగర్ సర్కిల్ క్రీడాకారులు చాంపియన్ షిప్‌లను సాధించారు. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో డిసెం బరు 23, 24, 25 తేదీల్లో నిర్వహించిన జూనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో జిల్లా బాలికల జట్టు తృతీయ స్థానం సాధించింది.



● జూలై 7వ తేదీన తెలంగాణ రాష్ట్రస్థాయి చదరంగ పోటీలను అల్గునూరు చౌరస్తాలోని లక్ష్మీ నరసింహ కన్వెన్షన్ హాల్‌లో జీనియస్ చదరంగ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సెప్టెంబరు 18న గంగాధర మండలం కురిక్యాలలో సబ్ జూనియర్ షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించారు. జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో హుజూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నవంబర్ 29, 30, డిసెంబర్ 1వ తేదీల్లో రాష్ట్రస్థాయి హాకీ పోటీలను నిర్వహించారు. డిసెంబరు 9, 10, 11 తేదీల్లో కరీంనగర్ సమీపంలోని కొత్తపల్లిలో అల్ఫోర్స్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలను నిర్వహించారు.

బీసీసీఐ సీనియర్ వన్డే పోటీలకు శ్రీవల్లి ఎంపిక

జిల్లాకు చెందిన కట్ట ఉమారాణి, లక్ష్మారెడ్డి కుమార్తె కట్ట శ్రీవల్లి ఉమ్మడి జిల్లా నుంచి మొట్ట మొదటిసారిగా బీసీసీఐ సీనియర్ మహిళలు క్రికెట్‌వన్డే పోటీలకు ఎంపికైంది. ఆమె హైదరాబాద్ మహిళల జట్టుకు ఎంపికై ప్రతిభ చాటింది.

ఉత్సాహంగా కరీంనగర్ మారథాన్...

కరీంనగర్ రన్నర్స్, సైకిల్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్ పసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన కరీంనగర్ మార థాన్ ఉత్సాహంగా సాగింది. ఐదు ఈ మారథాన్‌లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు.

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో...

పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ సంవత్సరం 38 క్రీడాంశాల్లో జిల్లాస్థాయి పోటీలను నిర్వహించారు. 24 జోనల్‌స్థాయి (ఉమ్మడిజిల్లా) పోటీలు నిర్వహించి ఈ పోటీల్లో ప్రతిభచాటిన క్రీడకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపించారు.

వివాదాస్పదంగా క్రీడా ప్రాంగణాల టెండర్ల ప్రక్రియ...

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉన్న ఇండోర్ స్టేడియాన్ని, స్కేటింగ్ రింగులను రెండు సంవత్సరాలకాలంపాటు మిగతా 8వ పేజీలో


కబడ్డీ ఆడుతున్న బాలికలు (ఫైల్)

ప్రభుత్వానికి, ఉద్యోగులకు వారధిలా పని చేయాలి


మారం జగదీశ్వర్, దారం శ్రీనివాస్‌రెడ్డిలకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న కరీంనగర్, చొప్పదండి యూనిట్ల అధ్యక్షులు రాజేశ్‌భరద్వాజ్, కామ సతీష్

సుభాష్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వానికి, ఉద్యోగులకు వారధిలా పని చేయాలని టీఎన్‌జీవోస్ కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ సూచించారు. ఆదివారం కరీంనగర్ టీఎన్‌జీవోస్ భవన్‌లో కొత్త కార్యవర్గాల అభినందన సభను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎన్‌జీవోస్‌కు 78 ఏళ్ల చరిత్ర ఉందని, సంఘం నిబద్ధతతో, కమిట్‌మెంట్‌తో పని చేస్తుందన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజల్లో ఎంతో చైతన్యం ఉందని, తెలంగాణ ఉద్యమంలోనూ జిల్లా వాసులు చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. సంఘ సభ్యులు ఐకమత్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేయాలన్నారు. కరీంనగర్, చొప్పదండి యూనిట్ల కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్‌రెడ్డి, సర్దార్ హర్మిందర్‌సింగ్, కోశాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, అసోసి యేట్ అధ్యక్షుడు వొంటెల రవీందర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, చొప్పదండి అధ్యక్షుడు కామ సతీష్, కార్యదర్శి గిరిధర్‌రావు, శైలజ, శారద, కరుణాకర్, లవకుమార్, కమలాకర్, వాస్తవిక్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి


సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

సుభాష్‌నగర్/కరీంనగర్ టౌన్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శిబిరాన్ని వారు ఆదివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మణిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహస్వామి, పీఆర్టీయూ టీఎస్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ముస్కు తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కరుణాకర్‌రెడ్డి, జై పాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోలు సత్యనారాయణ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు బెజ్జంకి ఆంజ నేయులు, జిల్లా అధ్యక్షుడు గుండా రాజిరెడ్డి, ప్రధానకార్యదర్శి మహేశ్, ఉపాధ్యక్షులు రమేశ్ పాల్గొన్నారు.

లోపలి పేజీల్లో
ముగిసిన రాష్ట్రస్థాయి జూడో పోటీలు 7లో
విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి
టీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మునగాల మణిపాల్‌రెడ్డి 6లో

సాహితీ వైభవం


కళాభారతిని ఆధునీకరించినందుకు కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయిని సన్మానిస్తున్న కళాకారులు (ఫైల్)

- సాహితీ సంస్థల ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణలు
- పలు సాంస్కృతిక కార్యక్రమాలు

కరీంనగర్ కల్చరల్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): సాహిత్య, సాంస్కృతిక కళారంగాల్లో జిల్లా సుస్థిర స్థానం సంపాదించుకుంది. 2024లో ఎన్నో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో సాహితీవేత్తలు, కళాకారుల ప్రతిభను దశదిశలా చాటింది. ఎందరో కవులు, కళాకారులు తమ సృజనాత్మకతకు పదును పెడుతూ కళాగళం కవాతు చేస్తున్నారు. స్వచ్ఛంద, సాహిత్య, సామాజిక, కళా సేవా ఆధ్యాత్మిక సంస్థలు తమదైన శైలిలో కొత్త ఒరవడిని సృష్టిస్తూ వాటి ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నాయి. ఈ యేడు జరిగిన కార్యాక్రమాలను ఒకసారి 'యాది' చేసుకుందాం



- జిల్లా సాహితీ సంస్థల సమాఖ్య సాహితీ గౌతమి ఆధ్వర్యంలో ఉజ్వల పార్క్ సమీపంలో 5 గంటల ప్రభుత్వస్థలాన్ని పొందారు. బొమ్మలమ్మగుట్ట, బమ్మెర పోతన గ్రామం, రామగిరి ఖిల్లాలను సాహితీ స్నేహ యాత్ర పేరుతో 100 మంది కవులు, కళాకారులను సంస్థ నిర్వాహకులు సందర్శింపజేశారు. కాండూరి వేంకటేశ్వర్లు రాసిన మా ఊరి వాగు, సంపత్ రాజ్ రాసిన సరకృతులు, నేలతల్లి పదాలు పుస్తకావిష్కరణలు జరిగాయి.

- తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆచార్య అనుమాండ్ల భూమయ్య సంపాదకత్వంలో వచ్చిన కరీంనగర్ కవులు నాడు-నేడు పుస్తకావిష్కరణ, యోగాచార్య సంపత్‌కుమార్ రాసిన యోగా ఫర్ ఉమెన్ పుస్తకావిష్కరణ జరిగాయి.

- ప్రజ్ఞాభారతి జాతీయ సాహితీ పరిషత్, ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో రాజీవ్ మల్హోత్రా, విజయ విశ్వనాథన్ రచించిన ద స్నేక్స్ ఇన్ గంగా పుస్తక పరిచయ సభ నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా కవి సమ్మేళనం జరిగింది. సారంగి నవలకుగాను చుండూరు సీతకు రజనీశ్రీ సాహిత్య పురస్కారం అందజేశారు. సమైక్య సాహితీ సంస్థతో కలసి డాక్టర్ గంగ్ర లక్ష్మణరావు రాసిన లక్ష్మీనృసింహ శతకాన్ని ఆవిష్కరించారు. కాంచనపల్లి రవికాంత్ రాసిన నానీ కిరణాలు, పుప్పాల కృష్ణగోపాల్ రాసిన కొత్త గాలి పుస్తకాల పరిచయసభ నిర్వహించారు. సమైక్య సాహితి ఆధ్వర్యంలో అవధాని అవుసుల భాను ప్రకాశ్‌కు కల్వకుంట రఘు నాథాచార్య స్మారక పురస్కార ప్రదానం జరిగింది.

కళాభారతికి పూర్వ వైభవం..

జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో మేయర్ సునీల్‌రావు సహకారంతో కరీంనగర్ కళాభారతి పూర్వ వైభవం సంతరించుకుంది. దీంతో వారు డిసెంబర్ 3న నూతన కళాభారతిని ప్రారంభించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

- తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ప్రతీ నెలా పౌర్ణమికి ఎన్నీల ముచ్చట్ల కవితా గోష్ఠులు జరిగాయి. తోట నిర్మలారాణి రాసిన అద్దం నా చిరునామా కాదు, విలాసాగరం రవీందర్ రాసిన కొన్ని మబ్బులు కందుకూరి అంజయ్య రాసిన కదలిక పుస్తకావిష్కరణలు జరిగాయి. సుంకిరెడ్డి నారాయణరెడ్డి సాహిత్య పరిచయం-పరామర్శ అంశంపై సదస్సు జరిగింది. జూలూరి గౌరీశంకర్ రాసిన మా వాట మాకే పుస్తకావిష్కరణ జరిగింది.

- సాహితీ సోపతితో కలసి డాక్టర్ నలిమెల భాస్కర్ రచించిన సుద్ద ముక్క పుస్తక ద్వితీయ ముద్రణ అవిష్కరణ నిర్వహించారు. భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వంలో వచ్చిన పలు పుస్తకాలను రవీంద్ర భారతిలో ఆవిష్కరించారు. సర్వ వైదిక సంస్థానం ట్రస్టు ఆధ్వర్యంలో పద్య కవి శేషం విజయలక్ష్మీ నరసింహాచార్యులు రాసిన వైజయంతి పుస్తక ద్వితీయ ముద్రణ ఆవిష్కరణ జరిగింది.

- అక్టోబరులో అన్నవరం దేవేందర్‌కు బీసి రైటర్స్ వింగ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో స్టేట్ లిటరసీ అవార్డు అందజేశారు. రాష్ట్ర స్థాయి కాళోజి నారాయణరావు పురస్కారానికి డాక్టర్ నలిమెల భాస్కర్ ఎంపికయ్యారు.

- ఆగస్టులో ప్రముఖ సంస్కృతాంధ్ర, ఉభయ వేదాంత పండితుడు గోవర్ధన రాఘవాచార్యుల స్మృత్యర్థం డాక్టర్ గంగ్ర లక్ష్మణరావుచే అష్టావధానం జరిగింది. సెప్టెంబరులో గోవర్ధన రాఘవీయం పేరుతో గ్రంథావిష్కరణ చేశారు.

- కరీంనగర్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ప్రతీ నెలా 2వ శనివారం చిన్ని తెర పేరుతో షార్ట్ ఫిల్మ్‌ల ప్రదర్శన నిర్వహిస్తున్నారు. నవంబర్‌లో ఫిలిం ఫెస్టివల్ నిర్వహించారు.

● కళా రంగంలో...

కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు జి కృపాదానంకు మెదక్‌లో వెల్లూరు ఫౌండేషన్ వారు ఫిబ్రవరిలో నంది పురస్కారం అందజేశారు. సల్వాజీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నవంబరులో కలెక్టరేట్ ఆడిటోరియంలో సల్వాజి సంధ్య సినీ నేపథ్య గాయని చిత్ర పాడిన 70 పాటలను ఏకధాటిగా 7 గంటలు పాడి రికార్డులను కైవసం చేసుకున్నారు.

నిరుద్యోగుల పక్షాన పోరాడుతాం

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్


ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నిరుద్యో గుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం నగరంలోని ఎంపీ కార్యాల యంలో దీన్ దయా ల్ కోచింగ్ సెంటర్‌లో చదువుకుని ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాట తప్పింద న్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేం దుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు మాట్లాడుతూ బండి సంజయ్ సహకారంతోనే ఉద్యోగాలు సాధించామని తెలిపారు. కార్యక్రమంలో రాగుల నగేష్, అమర్‌నాథ్‌యాదవ్, రాజశేఖర్, వెంకటేష్, కార్తిక్, ప్రియాంక పాల్గొన్నారు.


ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

● కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సమర సేన, సెక్రెటరీ జబీ, జాయింట్‌సెక్రెటరీ శ్రీకాంత్, చంద్రకళ, పబ్లిసిటి సెక్రెటరీ కిరణ్, కార్యవర్గ సభ్యులు శేఖర్, భాగ్యలక్ష్మి, శ్రావ్య పాల్గొన్నారు.

●బండి సంజయ్‌కుమార్ ఆదివారం నగరంలోని రేకుర్తి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ పశ్చిమ జోన్ కన్వినర్ జాడి బాల్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్‌రావు, అజ య్‌వర్మ, పొన్నాల రాములు, కార్పొరేటర్ ఏదుల్ల రాజ శేఖర్, గోదారి నరేష్, సాయికుమార్, రవి నాయక్, రాజేష్, రావుల భాస్కరాచారి పాల్గొన్నారు.

● **కరీంనగర్ రూరల్:** కరీంనగర్ మండలం బొమ్మకల్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం పర్యటించారు. ఆలయాలను సందర్శించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు మాడిశెట్టి సంతోష్, దాది సుధాకర్, సాయవేని సదానందం, లుబాల శ్రీనివాస్, పాశం తిరుపతి, చిందం అశోక్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

వీణవంక/సైదాపూర్/గన్నేరువరం డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని జమ్మికుంటరూరల్ సీఐ కిషోర్ హెచ్చరించారు. మండలంలో ఆదివారం ఎస్ఐ తోట తిరుపతితో కలిసి డ్రంకెన్‌డ్రైవ్ ఆయన తనిఖీలు నిర్వహించారు. సైదాపూర్ ఎస్ఐ సీహెచ్ తిరుపతి విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం రాత్రి నుంచి మండల వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. గన్నేరువరం మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఎస్ఐ తాండ్ర నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురి వాహనాలను సీజ్ చేశారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



ఎస్‌యూ గేటు ఎదుట జెండా నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గణేశ్‌నగర్, డిసెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ గేట్ ఎదుట ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. నూతన విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. శాతవాహన యూనివర్సిటీకి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాజుకుమార్, భాష, వినోద్, మహేష్, మహేందర్, మనీష్, శంకర్, దత్తు, చందు, దీక్షిత్, మల్లేష్, రోహిత్, రఘు, నవీన్, కల్యాణి, శిరీష పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం

మల్లాపూర్, డిసెంబరు, 29 (ఆంధ్రజ్యోతి): పక్షం రోజుల క్రితం దుబాయ్‌లో జరిగిన బస్సు బోల్తా ఘటనలో జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మానల అశోక్(47) చికిత్స పొందుతూ మరణించగా ఆయన మృతదేహం ఆదివారం స్వగ్రామానికి చేరుకుంది. శవపేటికను చూసిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. అశోక్ నాలుగు నెలల క్రితం దుబాయ్ వెళ్లాడు. బస్సు ప్రమాదంలో మృత్యు వాత పడి విగత జీవిగా మల్లాపూర్‌కు చేరుకోవడంతో విషాద చాయలు అలుముకున్నాయి. అశోక్‌కు భార్య లక్ష్మి, ముగ్గురు కూ తుళ్లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మెట్‌పల్లి రూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపిన వివారల ప్రకారం...రాజస్థాన్‌లోని కైలాస్‌నగర్‌కు చెందిన మీనా కిషన్(20) బతుకుదెరువు కోసం మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్‌కు రెండేళ్ల క్రితం వచ్చాడు. గ్రామంలోని ఓ హోటల్‌లో పని చేస్తున్నాడు. పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై మెట్‌పల్లికి వెళ్లి తిరిగి గ్రామానికి బయలు దేరాడు. ఈ క్రమంలో వెల్లుల్ల గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తలకు బలమైన గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మీనా కిషన్ ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయాడా, మరేదైన వాహనం ఢీకొన్నదా అని దర్యాప్తు చేస్తున్నారు.

ఒంటరితనం భరించలేక మహిళ ఆత్మహత్య

చొప్పదండి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన సంకేపల్లి శంకరమ్మ(51) అనే మహిళ ఒంటరితనం భరించలేక ఇంటిలో ఉరివేసుకుని మృతిచెందినట్లు ఎస్‌ఐ అనూష తెలిపారు. శంకరమ్మ దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు. ఇద్దరికి వివాహాలు అయ్యాయి. కుమారుడు కరీంనగర్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. కూతురు గోదావరిఖనిలో ఉంటోంది. భర్త శంకరయ్య, కరీంనగర్‌లో కుమారుడి వద్ద ఉంటున్నాడు. శంకరమ్మ చొప్పదండిలో ఉంటున్నది. ఒంటరితనంతోపాటు ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. శంకరమ్మ కుమారుడు సుంకేపల్లి సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

హుజూరాబాద్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపు వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన జి శ్రీనివాస్, ఎం సతీష్‌లు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన టాటా ఏసీ వాహనం ఢీ కొట్టింది. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సతీష్ పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బస్సులో గుండెపోటుతో వృద్ధుడి మృతి


మృతి చెందిన ఆకుల గంగయ్య

గంగాధర, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గంగాధరలో ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామానికి చెందిన ఆకుల గంగయ్య (70) ఆదివారం కరీంనగర్‌కు పని నిమిత్తం వెళ్లాడు. ఇంటికి చేరేందుకు కరీంనగర్ నుంచి లింగాపూర్ వెళ్లే బస్సు ఎక్కాడు. బస్సు గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా సమీపానికి వచ్చిన గంగయ్య గుండెపోటుకు గురై ఇబ్బంది పడ్డాడు. ప్రయాణికులు గమనించి బస్సు డ్రైవర్‌కు విషయం చెప్పారు. డ్రైవర్ వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బస్సును మళ్లించాడు. ప్రయాణికులు గంగయ్యను పీహెచ్‌సీలోకి తీసుకెళ్లారు. పరీక్షించిన సిబ్బంది అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో గంగయ్య కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఐతుపల్లికి తీసుకెళ్లారు.

గోదావరిలో దూకి వ్యాపారి ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): గోదావరి నదిలో దూకి ఐనికి చెందిన వ్యాపారి నాగవెల్లి సత్యనారాయణ(58) ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక మేదరిబస్తీలో పెయింటింగ్ షాప్ నిర్వాహకుడు సత్యనారాయణ మధ్యాహ్నం తన స్కూటీపై గోదావరి బ్రిడ్జి మీదకు వెళ్లాడు. స్కూటీని వదిలి ఆధార్ కార్డు వాహనంపై ఉంచి నదిలో దూకాడు. కొద్దిసేపటికి మృతదేహం ఒడ్డుకు కొట్టుకురావడంతో పోలీసులు వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సత్యనా రాయణకు భార్య, ఇద్దరు కుమారైలు ఉన్నారు. తన భర్త అనా రోగ్యంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు సత్యనారాయణ భార్య జయప్రద ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు టుటౌన్ పోలీసులు తెలిపారు.

జగిత్యాలలో బాలిక కిడ్నాప్‌నకు యత్నం

జగిత్యాల క్రైం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) :జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐదేళ్ల బాలికను కిడ్నాప్ చేసేందుకు యత్నించిన ఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దంపతులు తమ ఐదేళ్ల కూతురుతో కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణి నగర్ ప్రాంతంతో పని నిమిత్తం చేరుకున్నారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న హోటల్ వద్ద దంపతులు ఉండగానే తన కూతురుని మద్యం మత్తులో సిరిసిల్లా జిల్లా కేంద్రానికి చెందిన నవీన్ అనే యువకుడు అపహరించేందుకు యత్నించాడు. గమనించిన బాలిక తండ్రి అరుపులు పెట్టడంతో స్థానికులు యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జన జీవన స్రవంతిలో కలవాలి


నిత్యావసర సరుకులు అందజేస్తున్న డీఎస్పీ రాములు

కోరుట్ల రూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబ సభ్యులకు దగ్గర కావాలని మెట్‌పల్లి డీఎస్పీ అడ్డూరి రా ములు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు తిప్పిరి తిరుపతి కుటుంబ సభ్యులను కలిసి కోరారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్‌నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న తిరుపతి కుటుంబ సభ్యులను కలిసి నిత్యావ సర సరుకులను అందించారు. కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకు న్నారు. పిల్లల చదువులు ఎలా సాగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. దళ సభ్యుడి నుంచి కేంద్ర కమిటి సభ్యుడిగా ఎదిగిన తిరుపతి కుటుంబ సభ్యుల పరిస్థితిని గమనించి ప్రభుత్వానికి లొంగిపోవాలని ఈ సందరంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ సురేష్‌బాబుతో పాటు ఎస్ఐ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒగ్గు కథలతో చైతన్యం

- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారుడు
- తెలంగాణ ఉద్యమంలో ఊరూరా పర్యటనలు
- కరోనా మహమ్మారిపై ప్రదర్శనలు
- ఢిల్లీ వేదికగా ఒగ్గుకథకు గుర్తింపు


ఢిల్లీలో ప్రదర్శన ఇస్తున్న దేవయ్య, బృంద సభ్యులు (ఫైల్)

తంగళ్లపల్లి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఒగ్గు కథల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్నాడు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండే పల్లి గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు దేవయ్య. మండేపల్లి గ్రామానికి చెందిన దేవయ్యకు చిన్నతనం ఒగ్గు కథలంటే ఆసక్తి. తన తాత ఒగ్గు రాజనర్సు నుంచి కథలు చెప్పడం నేర్చుకున్నాడు. సామాజిక అంశాలను ఒగ్గు కథకు జోడించి ప్రదర్శనలు ఇవ్వడం దేవయ్య ప్రత్యేకత.

దాదాపు 20 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చాడు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఊరూరా తిరుగుతూ ఉద్యమ స్ఫూర్తిని రగిలించాడు. కరోనా కాలంలోనూ వైరస్ వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒగ్గు కథల ద్వారా అవగాహన కల్పించాడు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఒగ్గు కథ ప్రదర్శనలు ఇచ్చాడు. ఆజాదీ కా అమృత్ మహో త్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, సంగీత నాటక ఆకాడమీ ఆధ్వర్యంలో ఢిల్లీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఎనిమిది మంది ఒగ్గు కథ కళాకారుల బృందంతో ప్రదర్శన ఇచ్చాడు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆంగ్లేయులను గడగడలాడించిన తెలంగాణవాసి రాంజీ గోండు వీరగాథను ప్రదర్శించి జాతీయ స్థాయిలో ఒగ్గు కథ గుర్తింపును చాటాడు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాల ఒగ్గు కథ మహోత్సవానికి ఆహ్వానం అందు కున్నాడు. గూగుల్ మీట్ ద్వారా ప్రదర్శన ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందాడు.

ప్రభుత్వ కార్యక్రమాలతో గుర్తింపు

ఒగ్గు దేవయ్య, కళాకారుడు, మండేపల్లి

ప్రభుత్వ కార్యక్రమాల్లో సామాజిక అంశాలపై ప్రదర్శనలు ఇవ్వడంతో గుర్తింపు వచ్చింది. ఒగ్గు కథకు అంత ర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన కళాకారుడు మిద్దె రాములును స్ఫూర్తిగా తీసుకొని ముందు కెళ్తున్నాం. మల్లన్న దేవుడి పట్నాలు ఎక్కువగా వేస్తాం. వ్యవసాయం చేసుకుంటూ ప్రదర్శనలు ఇస్తున్నా.



ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం కేటాయించాలి

సుభాష్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ఐదు శాతం వాటా కల్పించాలని తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ సదరంలో దొర్లిన తప్పులను సవరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో దివ్యాంగులు బస్సు ప్రయాణం చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు రెండు, మూడు సీట్లను ప్రత్యేకంగా కేటాయించాలని కోరారు. మహిళ దివ్యాంగుల కోసం జిల్లా కేంద్రంలో వసతి గృహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్హతతో సంబంధం లేకుండా అర్హులైన దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనం మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో దివ్యాంగులకు ఐదు శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగిరి జగదీశ్వంచారి, కాసారంపు పర్శరాములు, ఆకుల చంద్రశేఖర్, అజీజ్, జి పద్మ, బి స్వరూప, ఆర్ అరుణ, నాగరాజు, మహేందర్, పోచమల్లు, జె రాజన్న, కె నాగరాజు, కామెర వెంకటేష్, విష్ణు, తిరుపతి, మల్లేశం, శ్రీనివాస్, ప్రభాకర్, సంపత్ పాల్గొన్నారు.

రూపాయి బిళ్ల పై మన్మోహన్ సింగ్ చిత్రపటం

గొల్లపల్లి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవ పట్నం గ్రామానికి చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, సైకత శిల్పి గాలిపెల్లి చోళేశ్వరా చారి రూపాయి బిళ్ల పై మాజీ ప్రధాని, స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్ర పటం చిత్రీకరించి ప్రతిభను చాటాడు. మన్మోహన్ సింగ్‌కు రూపాయి బిళ్ల పై తన చిత్రం లిఖించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్థిక సంస్క రణలకు చిహ్నంగానే రూపాయి బిళ్లపై వారి చిత్ర పటంను వేసినట్లు చోళేశ్వరాచారి తెలిపారు. ఆయనను పలువురు అభినందించారు.


రూపాయి బిళ్లపై స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్ర పటం


రాజన్న దర్శనం కోసం క్యూలైన్‌లో ఉన్న భక్తులు


రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న పాట్నా హైకోర్టు జడ్జి

రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

వేములవాడ కల్చరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజన్న క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. కోడెమొక్కు క్యూలైన్‌లో భక్తులు రెండు గంటలపాటు నిరీక్షించారు. అనుబంధ ఆలయాల్లో కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

- కాగా వేములవాడ రాజరాజేశ్వరస్వామిని ఆదివారం పాట్నా హైకోర్టు జడ్జి జి.అనుపమ చక్రవర్తి దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి వచ్చిన ఆమెకు సిరిసిల్ల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గడ్డం మేఘన పూల మొక్కను అందజేశారు. అనంతరం రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆమెకు ఆలయ అద్దాల మండపంలో అర్చకులు ఆశీర్వచనం, ఈవో వినోద్‌రెడ్డి స్వామివారి పట్టు వస్త్రాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి రాజన్న ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

- తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మునగాల మణిపాల్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మునగాల మణిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 2023 నుంచి అమలు కావలసిన పీఆర్సీ 18 నెలలు ఆలస్యమైందని, వెంటనే ప్రభుత్వం పీఆర్సీ నివేదిక తెప్పించుకుని 42 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలో కనీసం రెండు డీఏలను ఇవ్వాలన్నారు. 20 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని, వెంటనే వారిని చర్చలకు పిలవాలని కోరారు. ఆదర్శ పాఠశాలలను పాఠశాల విద్యా డైరెక్టరేట్‌లో విలీనం చేసి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏరుకొండ నర్సింహాస్వామితోపాటు 33 జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మునగాల మణిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు, పోలంపల్లి ఆదర్శ్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లాశాఖ అధ్యక్షుడు పటోళ్ల బలవంత్‌రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సోగల సుదర్శన్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జుర్రు నారాయణ, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కనుమల్ల రవికుమార్, మహ్మద్ మన్సూర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంప చంద్రశేఖర్, కామారెడ్డి జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి ముజీబుద్దీన్, కాంబ్లీ గోపాల్, మోహన్, రమేశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

రంగరావుపేటలో చిరుతపులి కలకలం

- కుక్కలపై దాడి చేసిందని గ్రామస్థుల భయాందోళన


చిరుతపులి పాదముద్రలు

మెట్‌పల్లి రూరల్, డిసెంబరు 29 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని రంగరావుపేట గ్రామ శివారులోని వ్యవసాయ చేన్ల వద్ద చిరుత పులి సంచారం కలవరం రేపుతోంది. గ్రామ శివారులోని తాతమ్మ గుడి సమీపంలో రెండు కుక్కలపై దాడి చేసి ఒక్కదాని ఎత్తుకెళ్లగా మరొక్క దాని కళేబరాన్ని ఆదివారం ఉదయం గ్రామస్థులు గుర్తించారు. గ్రామస్థులు తెలిపిన వివారల ప్రకారం..గ్రామానికి చెందిన సంగెపు రమేష్ మొక్కజొన్న తోటలో రెండు పెంపుడు కుక్కలను శనివారం రాత్రి కట్టేసి వెళ్లాడు. వాటిపై చిరుత పులి దాడి చేసి దానిని చంపిందని రైతు రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. చిరుతపులి ఈడ్చుకెళ్లిన గుర్తులు, పాదముద్రల గుర్తులు కనిపించడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ బీట్ అధికారి సత్తార్ సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న పాదముద్రలు, గుర్తులను పరిశీలించాడు. రాళ్లతో కూడిన మట్టి నేల కావడంతో పాదముద్రలు చిరుతపులివా ? లేక మరేదైనా జంతువా అని గుర్తించడం కష్టంగా ఉందని, ఉన్నత అధికారులతో పూర్తి స్థాయిలో పరిశీలించి ఏ జంతువు అనేది నిర్ధారిస్తామన్నారు. చిరుత పులి సంచరిస్తున్నట్లు తెలియడంతో రైతులు తమ పొలాల దగ్గరకు వెళ్లడానికి భయపడుతున్నారు. గొర్రెలు, పశు పెంపకదారులు సైతం సమీప అటవీ ప్రాంతంలోకి వెళ్లడానికి ఆందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి చిరుతపులి బంధించి, ఇతర ప్రాం తాలకు తరలించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బెల్ట్‌షాపులో తనిఖీలు

జమ్మికుంట, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పిట్టలవాడలో గల బెల్ట్‌షాపులో పోలీస్‌లు ఆదివారం తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో రూ.3080 విలువ గల మద్యం స్వాధీనం చేసుకున్నారు. మద్యం నిల్వ చేసిన బొంగోని శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

పోచమ్మ ఆలయంలో చోరీ

హుజూరాబాద్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పరిధిలోని దమ్మక్కపేట గ్రామ పోచమ్మ ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. పోచమ్మతల్లి ఆలయాన్ని శుభ్రం చేయడం కోసం శనివారం ఉదయం భద్రయ్య అనే వ్యక్తి వచ్చాడు. ఆలయ ద్వారం తాళం పగలగొట్టి ఉండడంతో స్థానికులకు చెప్పాడు. సుమారు రూ. 1.50లక్షల విలువ గల ఆలయంలోని ఇత్తడి దీపం, కుదురు, ఇత్తడి గంట, 15గ్రాముల అమ్మవారి పుస్తెలతాడు చోరీ జరిగినట్లు చెబుతున్నారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చోరీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


ఎంపికైన రాఘవపూర్ విద్యార్థులు

పెద్దపల్లి రూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పెద్ది శ్రీనిత్య, కుంట ప్రణీత, గాయత్రి ముగ్గురు విద్యార్థులు సీఎం కప్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంతు తెలిపారు. సోమవారం వరంగల్‌లో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పీడీ శైలజ వారిని అభినందించారు. కాగా సీఎం కప్ 2024లో భాగంగా నిర్వహించనున్న కబడ్డీ పోటీలకు పెద్దపల్లి మండలంలోని నిట్టూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు వినయ్, నవీన్, నగేష్, అశ్విన్, వినయ్, బాలికల విభాగంలో సాత్విక, అక్షర, లావణ్య, ఎండీ టీనా, వర్షలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య తెలిపారు. వరంగల్‌లో ఈనెల 30 నుంచి జనవరి 2 వరకు జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

వరుస రోడ్డు ప్రమాదాలు

- మూడు రోజుల్లో ఏడుగురికి గాయాలు



హుజూరాబాద్‌లో ప్రమాదంలో దెబ్బతిన్న బస్సు

హుజూరాబాద్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణ శివారులోని హనుమకొండ ప్రధాన రహదారిపై కేసీ క్యాంప్ సమీపంలో వరుస రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మూడు రోజుల్లో జరిగిన ప్రమాదాల్లో ఏడుగురికి గాయాలయ్యాయి. శనివారం తెల్లవారుజామున రాజన్న సిరిసిల్ల జిల్లా ఆదర్శ పాఠశాల విద్యార్థులు విహారయాత్రకు వెళ్లి వస్తుండగా కేసీ క్యాంపు వద్ద వెనుక నుంచి లారీ ఢీ కొట్టింది. ఇందులో ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. అదేరాత్రి శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కాగా గురువారం రాత్రి హుజూరాబాద్ పరకాల క్రాస్ రోడ్ సమీపంలో టాటా ఏసీ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో జూపాక గ్రామానికి చెందిన ఇద్దరికి గాయాలయ్యాయి. అరగంట సమయంలోనే డిపో క్రాస్ రోడ్ వద్ద డివైడర్‌ను బొలేర వాహనం ఢీ కొట్టడంతో చెల్పూర్ గ్రామానికి చెందిన ఇద్దరికి గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వరుసగా మూడ్రోజుల్లో నాలుగు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు గాయపడడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల ఎన్‌హెచ్-563పై వాహనాల రద్దీ బాగా పెరిగిందని, నేషనల్ హైవే అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ


స్వామి వారి ఊరేగింపు నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

రాయికల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలోని త్రికూటాలయం ఆవరణలో ఆదివారం సాయంత్రం చండీ పరివార్, అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి ఊరేగింపు, గణపతి హోమం, అభిషేకం చేయగా, రాత్రి మహా పడిపూజను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ శర్మ, భరత్ శర్మ, స్కందత్, గుడికోట ఆలయ కమిటీ, చండీ పరివార్ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలు



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రస్థాయి సీఎం కప్-2024 జూడో పోటీలు ముగిశాయి. మూడు రోజులుగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. జిల్లా యువజన క్రీడాశాఖాధికారి శ్రీనివాస్‌గౌడ్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, ఈసీ మెంబర్ మహేందర్ చివరిరోజు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు 29 జిల్లాల నుంచి 400 మందికిపైగా క్రీడాకారులు పాల్గొనగా వీరందరికి కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో మూడు రోజులు వసతి, సౌకర్యాలు కలెక్టర్ సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో జూడో అసోసియేషన్ మెంబర్స్, టెక్నికల్ అసోసియేషన్ మెంబర్స్, పీఈటీ, పీడీలు, కోచ్‌లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా యువజన క్రీడాశాఖాధికారి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. విజేతలకు హైదరాబాద్‌లో జరగనున్న బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఎం చేతులమీదుగా పతకాలను, నగదు పురస్కారాలను అందించనున్నారు.

● **బాలికల విభాగంలో విజేతలు..**

- 48 కేజీల విభాగంలో ఎస్ రమ్య(ఆదిలాబాద్), సీహెచ్ క్రిస్మస్(భద్రాద్రి కొత్తగూడెం), బి నక్షత్ర(హనుమకొండ) గెలుపొందారు.
- 52కేజీల విభాగంలో ఆర్ చాందిని(ఆదిలాబాద్), సావిత్రి(నారాయణపేట), చరిష్మ(యాదాద్రి భువనగిరి)
- 57 కేజీల విభాగంలో కె అలేఖ్య(ఆదిలాబాద్), బి స్పందన(ఖమ్మం), తేజశ్రీ(నిజామాబాద్), 63 కేజీల విభాగంలో ఎన్ శ్రీజ(వరంగల్), వి కావ్య(సూర్యాపేట), వి సాయిప్రీతి(రంగారెడ్డి), 70 కేజీల గ్రిల్స్ విభాగంలో కె రేవతి(వికారాబాద్), ఎ సుష్మిత(కరీంనగర్), కె కృపా(హన్మకొండ)
- 70 కేజీలపై విభాగంలో ఎంఎస్ శివాని(హైదరాబాద్), వెంకట రితిక(కరీంనగర్), కె బ్లెస్సీ(సూర్యాపేట) విజేతలుగా నిలిచారు.

● **బాలుర విభాగంలో విజేతలు..**

- 50 కేజీల విభాగంలో ఎల్ సతీష్(ఆదిలాబాద్), ఎ రామతేజ(నిజామాబాద్), బి గణేష్(కరీంనగర్),
- 55కేజీల విభాగంలో ఆర్ తరుణ్(ఆదిలాబాద్), పి ప్రశాంత్(భద్రాద్రి కొత్తగూడెం), ఎండీ సుతుద్దిఖాన్(హైదరాబాద్)
- 60 కేజీల విభాగంలో శ్రీహరి(జోగులాంబ గద్వాల్), బి సతీస్ కుమార్(ఖమ్మం), ఎం హర్షవర్ధన్(ఆదిలాబాద్)
- 66కేజీల విభాగంలో కె అఖిల్(జయశంకర్ భూపాలపల్లి), ఆర్ గణేశ్(కరీంనగర్), ఎండీ నసీరుద్దీన్(వరంగల్),
- 66 కేజీల పై విభాగంలో కె సంజీవ్(హైదరాబాద్), బి రవి(మహబూబాబాద్), ఆర్ మధు(ఆదిలాబాద్) విజేతలుగా నిలిచారు.

రాష్ట్రస్థాయి సీఎంకప్ హ్యాండ్‌బాల్ పోటీల్లో.. ఉమ్మడి జిల్లా జట్టుకు తృతీయ స్థానం



తృతీయ స్థానం సాధించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సీఎంకప్ హ్యాండ్‌బాల్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర జట్టు తృతీయ స్థానం సాధించింది. ఈ నెల 27 నుంచి 29 వరకు హన్మకొండలో నిర్వహించిన పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర జట్టు బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా డీవైఎస్‌వో శ్రీనివాస్, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్, ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్ కుమార్, రమణరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి నమిలకొండ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేశ్, ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ సంఘ బాధ్యులు పెద్దపల్లి కన్వీనర్ సురేందర్, సిరిసిల్ల కన్వీనర్ జె కృష్ణహరి, జగిత్యాల కన్వీనర్ పెద్దబోయిన శ్రీనివాస్, ప్రేమ్, విద్యాసాగర్, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళలకు డ్రైవింగ్ స్కూల్



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

● మూడు వేల మందికి శిక్షణ
● శిక్షణ ఇచ్చేది మహిళే

డ్రైవింగ్ వచ్చి ఉండడం ఇప్పుడు మహిళలకు అవసరంగా మారింది. మోటారు డ్రైవింగ్ స్కూల్స్‌లో పురుషులే ఉండడంతో మహిళలు ఇబ్బందిపడుతున్నారు. ఈ ఇబ్బందులను తొలగించాలనుకు అమ్మ మోటార్ డ్రైవింగ్ స్కూల్‌ను ప్రారంభించారు కరీంనగర్‌కు చెందిన అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పోతుగంటి సుజాతరెడ్డి. కరీంనగర్‌లో మూడేళ్లుగా ఒక మహిళా ట్యూటర్‌తో మూడు వేల మందికి డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చారు. ఈ స్కూల్‌ను ఏర్పాటు చేయడానికి ఉన్న నేపథ్యాన్ని ఆమె 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.



శిక్షణ పొందిన మహిళలతో సుజాత రెడ్డి, శిక్షకురాలు స్వప్న

తోటి మహిళల ఇబ్బంది తెలుసుకుని..

నేను 2006లో మోటార్ కారు డ్రైవింగ్ నేర్చుకున్న సందర్భంలో మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారో గమనించాను. నాతోపాటు డ్రైవింగ్ నేర్చుకోవడానికి వచ్చే మహిళల అనుభవాలు, ఇబ్బందులు స్వయంగా తెలుసుకున్నా.. అప్పుడే మహిళ శిక్షకురాలితో ఒక డ్రైవింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించా.. ఆ ఆలోచనను అమలులో పెట్టే క్రమంలో మా స్వచ్ఛంద సంస్థ ద్వారా పరిచయమైన గొల్లపెల్లి స్వప్నకు డ్రైవింగ్ వచ్చన్న విషయం గుర్తుకు వచ్చింది. ఆమె సహాయంతో డ్రైవింగ్ స్కూల్ ప్రారంభించాను ఎందరో గృహిణులు, డాక్టర్లు, వివిధ స్థాయిల్లో పనిచేసే ఉద్యోగులు, అధికారులు, విద్యార్థినులు మా వద్ద డ్రైవింగ్ శిక్షణ పొందారు.

వాహన మెయింటనెన్స్, కార్యాలయ అద్దె, ఇతర ఖర్చులు పోను శిక్షకురాలు స్వప్న అవ సరాలు తీరడానికి కొంత ఫీజు తీసుకుంటాం. ఇప్పటి వరకు మూడు వేల మందికి పైగా మా వద్ద డ్రైవింగ్ శిక్షణ పొందారు. మహిళలకు ఉపయోగపడేలా వివిధ వృత్తుల్లో టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్ తదితర వృత్తుల్లో శిక్షణ ఇచ్చే కేంద్రాలు కూడా నెలకొల్పాలని ఆలోచిస్తున్నాం.

డ్రైవింగ్ నాకు ఉపాధి కల్పిస్తోంది..

గొల్లపెల్లి స్వప్న, శిక్షకురాలు



ఆసక్తితో నేర్చుకున్న నేను నేర్చుకున్న డ్రైవింగ్ నాకు ఉపాధి కల్పిస్తోంది. మా వద్ద నేర్చుకునే మహిళలకు 20 రోజుల్లో సంపూర్ణంగా డ్రైవింగ్ వస్తుంది. కొందరు నాలుగైదు రోజుల్లోనే నేర్చుకున్నా ప్రాక్టీస్ కోసం 20 రోజులు శిక్షణ ఇస్తాం.

మహిళలందరూ డ్రైవింగ్ నేర్చుకోవాలి..

కరివేద జ్యోతి, గృహిణి



ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి బైక్, కార్ నడపడం వస్తే బాగుంటుంది. మగవారు ఇళ్లలో ఎప్పుడు అందు బాటులో ఉండక పోవచ్చు. డ్రైవింగ్ వస్తే మహిళలు స్వయంగా వెళ్లి పనులు చేసుకోవచ్చు.

భర్త అనారోగ్యం డ్రైవింగ్ నేర్చుకునేలా చేసింది..

సల్మా ఫాతిమా, గృహిణి



మావారు కేటరింగ్ చేస్తారు. ఆయన రెండు నెలల క్రితం అనారోగ్యానికి య్యారు. ఆయనను ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి ఎవరూ లేరు. దీంతో టూ వీలర్, కారు డ్రైవింగ్ నేర్చుకున్నా.

ధైర్యంగా నేర్చుకుంటున్నాం..

సాహితి, విద్యార్థిని



నేను బీటెక్ చదువుతున్నాను. కాలేజీకి వెళ్లడానికి డ్రైవింగ్ నేర్చుకోవాలనుకున్నా. 15 రోజుల్లోనే టూ వీలర్, కారు డ్రైవింగ్ నేర్చుకున్నా. అమ్మ డ్రైవింగ్ పాఠశాలలో మహిళా శిక్షకురాలు ఉండడం ధైర్యంగా వచ్చి డ్రైవింగ్ నేర్చుకుంటున్నాం.

నేషనల్ లెవల్ యోగాలో ప్రథమ, ద్వితీయ స్థానాలు



పురంశెట్టి స్వర్ణలత

ధర్మారం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఆదివారం నిర్వహించిన నేషనల్ లెవల్ యోగా చాంపియన్‌షిప్ 2024 పోటీల్లో ధర్మారంకు చెందిన పతంజలి యోగా సమితీకి ప్రథమ, ద్వితీయ స్థానాలు లభించాయి. ఇండియన్ యోగా స్కూల్ వారు నిర్వహించిన ఈ పోటీల్లో పతంజలి యోగా సమితి సాధకులు పురంశెట్టి స్వర్ణలతకు ప్రథమ స్థానం, బొమ్మవరం వేణుగోపా ల్‌రావుకు ద్వితీయ స్థానం లభించడంతో జిల్లా పతంజలి యోగా సహ ప్రబారి జంగిలి సుధాకర్, ధర్మారం మండల శాఖ మహిళా ప్రబారి మంజుల హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

గంగాధర, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గంగాధర జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పీడీ బాబు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని సయ్యద్ హనీఫా సీఎం కప్ ఖోఖో క్రీడల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చాటా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థినిని ప్రధానోపాధ్యాయురాలు అనితకుమారి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

ముగిసిన మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

▸▸ చివరి రోజు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు ▸▸ స్వామివారికి బోనాల సమర్పణ



ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

గొల్లపల్లి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : గొల్లపల్లి మండలం మల్లన్న పేట మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఆఖరి రోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో పోటెత్తింది. జాతర ఉత్సవాలు ఏడు వారాల పాటు వైభవంగా జరిగి ఆదివారం ఘనంగా ముగిశాయి. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు బెల్లం పానకంతో వం డిన బోనాలను నెత్తిన ఎత్తుకుని శివసత్తుల పూనకాల నడుమ ఆలయం వద్దకు ఊరేగింపుగా తరలివచ్చారు. బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి బోనాలు సమర్పిం చారు. ఆలయ పూజారులు కొండూరి రాజేందర్ శర్మ, కొండూరి రఘునందన్ శర్మ వేదమం త్రోచ్ఛరణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు. అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక దర్శనానికి విక్రయించిన టికెట్ల ద్వారా ఆలయానికి రూ. 39,940 ఆదాయం సమకూరినట్లు ఆల య ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య తెలిపారు. జాతరలో ఎస్సై చిర్ర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. మండల వైద్యాధికారి డా. నరేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. జాతర ఉత్సవాలను ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, ఆల య ఈవో విక్రమ్, ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక మంలో ఆలయ ఈవో విక్రమ్, తాజామాజీ ప్రజా ప్రతినిధులు సిద్దంకి నర్సయ్య, గోస్కుల రాజన్న, బేర కిషోర్, బీఆర్‌ఎస్వీ మండల శాఖ అధ్యక్షులు ఆవారి చందు, నాయకులు సిద్దం కి మల్లయ్య, భీమ సత్తయ్య, కడమండ సుధాకర్, మామిడిపెల్లి పోచమల్లయ్య, భీమ మహేష్, దాసరి మల్లయ్య, జాతర ఉత్సవాల ముగింపు సందర్భాన్ని పురస్కరించుకుని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మొదటి సారి ఆలయా న్ని సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

మల్లన్న భక్తుల సందడి



ధర్మపురిలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ధర్మపురి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి గోదావరి నది వద్ద ఆదివారం మల్లన్న భక్తుల రద్దీ పెరిగింది. భక్తులు పవిత్ర గోదావరి నదిలో స్నానాలు చేశారు. ఇక్కడి నుంచి తమ గ్రామాల్లో మల్లన్న పట్నాలు వేసుకునేందుకు తిరుగు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ధర్మపురి ఎస్‌ఐ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది నదీ వరకు వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలుగనీయకుండా చర్యలు చేపట్టారు. భక్తులు స్వామిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు.

మల్యాల: మల్యాల శివారులోని మల్లెగుట్టపై ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మల్లెగుట్ట మల్లన్న సన్నిధిలో పట్నాలు, బోనాలు తీసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ముందు నూతనంగా ఏర్పాటు చేసిన మెట్ల మార్గం, గుట్ట వెనుక బాగం నుంచి ఏర్పాటు చేసిన రహ దారి నుంచి భక్తులు మల్లెగుట్టపైకి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు.

దాడి సంఘటనలో ఇరువర్గాలపై కేసులు నమోదు

కరీంనగర్ క్రైం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కుటుంబ గొడవలతో పరస్పరం దాడి చేసుకున్న సంఘటనలో ఇరువర్గాలపై కేసులు నమోదు చేశామని వన్‌టౌన్ సీఐ బిల్ల కోటేశ్వర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... ముకరంపుర కు చెందిన అజీమొద్దీన్‌కు అతడి అల్లుడైన షోయబ్‌కు కుటుంబ గొడవలు ఉన్నాయి. ఆదివారం అజీమొద్దీన్ ఇంటికి వచ్చిన షోయబ్ మరో వ్యక్తితో కలిసి దాడి చేసేందుకు యత్నించాడు. వారిని అజీమొద్దీన్ కత్తితో దాడి చేయగా అల్లుడు షోయబ్‌తో పాటు మరొకరికి గాయాలయ్యాయి. ఈ విష యంపై ఇరువురు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి విచారణ చేస్తున్నా మని సీఐ తెలిపారు.

ఉమ్మడి జిల్లాస్థాయి క్విజ్ జోన్-2024 పరీక్షకు స్పందన



క్విజ్ పోటీలను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఐవీవై సీబీఎస్‌ఈ ఉన్నత పాఠశాలలో సిద్ధార్థ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు స్వర్గీయ దాసరి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి క్విజ్ జోన్-2024 ప్రిలిమినరీ పరీక్షకు విశేష స్పందన లభించింది. ఆదివారం పాఠశాలలో నిర్వహించిన ప్రిలిమినరీ విభాగంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠ శాలల నుంచి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉదయం పరీక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్‌రావు విశిష్ట అతిథిగా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్విజ్ పోటీలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో పోటీతత్వం అలవడు తుందన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీయవచ్చని అన్నారు. సాంఘికశాస్త్ర విషయంలో ఎనిమిది సంవత్సరాల నుంచి క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామని పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ప్రిలిమినరీ రౌండ్ నుంచి ప్రతిభ చాటిన ఎనిమిది గ్రూపులను ఎంపిక చేసి ఫైనల్ రౌండ్ నిర్వహిస్తామన్నారు. విజేతలకు నగదు పురస్కారాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జంగిలి సాగర్, ఐవీవై పాఠశాల చైర్మన్ పసుల మహేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం జరిగేనా..?

● జగన్నాథ్‌పూర్-బోర్నపల్లి గిరిజనులకు కలగానే వారధి ● నిధులు సరిపోక ప్రారంభం కాని పనులు



జగన్నాథ్‌పూర్-బోర్నపెల్లి గ్రామాల మధ్య పెద్దవాగు

రాయికల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జగన్నాథ్‌పూర్-బోర్నపెల్లి గ్రామాలమధ్య వంతెన నిర్మాణం కాక గ్రామస్థుల కల నెరవేరడం లేదు. మావోయిస్టు ప్రభావిత గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఐఏపీ (ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్) ద్వారా రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్-బోర్నపెల్లి గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగుపై వంతెన నిర్మాణానికి 2012-13లో రూ.కోటి నిధులు మంజూరు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిర్మాణం పనులు ప్రారంభం కాలేదు. వాగుపై వంతెన నిర్మాణం రూ.కోటితో పూర్తి కాదని, నిధులు పెంచాలని నిపుణులు సూచించినా ఇప్పటివరకు ఫలితం లేకపోయింది. నాటినుంచి నేటివరకు ప్రతియేటా వంతెన నిర్మాణానికి నిధులు పెంచాలని ప్రతిపాదనలు పంపినా స్పందన లేకుండా పోతోంది. గతంలో పలుమార్లు హైదరాబాద్ నుంచి చీఫ్ ఇంజనీరు బృందం పర్యటించి వంతెన నిర్మాణానికి నివేదికలు తయారు చేసింది.

రూ.కోటితో పనులు మొదలు పెడితే వంతెన తక్కువ ఎత్తులో నిర్మించాల్సి వస్తోందని వర్షాకాలంలో గోదావరి ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల ప్రయోజనం ఉండదని అధికారులు నివేదిక ఇవ్వడంతో సదరు నిధులు నిలిపివేశారు. బోర్నపల్లి, జగన్నాథ్‌పూర్ రెండు గ్రామాల్లోని గిరిజనుల రాకపోకలకు అనువుగా ఉండే ఈ వంతెనకు ప్రభుత్వం మిగులు నిధులు ఈ ఏడాది ప్రణాళికలో మంజూరు చేస్తే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది. రెండు గ్రామాల మధ్య ఈ పెద్దవాగులో యేటా వర్షాకాలంలో వాగు దాటుతూ పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు.

అమలు కాని కేంద్రమంత్రి హామీ

రాయికల్ మండల కేంద్రంలో 2015 మార్చి 2న రాయికల్‌కు వచ్చిన కేంద్ర గిరిజన శాఖమంత్రి దృష్టికి గిరిజన సమస్యలు మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు తీసుకెళ్లగా జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటుతో పాటు జగన్నాథ్‌పూర్ వంతెనకు నిధులు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు నిధులు మంజూరు ఆచరణకు నోచుకోలేదు.

ప్రతిపాదనలు పంపినా...ఫలితం శూన్యం

పాదం లతరాజు, మాజీ సర్పంచ్, బోర్నపల్లి



ఈ వంతెన నిర్మాణం కోసం నిధులు చాలవని ఇంజనీర్ల బృందం అధిక నిధుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపింది. తూర్పున ఎక్కువ నిధులు వెచ్చిం చి అధికారులు ఈవైపు నిధులు కేటాయించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి గిరిజనుల కష్టాలు తీర్చాలి.

నీరు వచ్చినప్పుడు వాగు దాటలేము

ఆత్రం విజయ సర్పంచ్, జగన్నాథ్‌పూర్



వర్షాకాలంలో పెద్దవాగులోకి నీరు వచ్చినప్పుడు వాగు దాటాలంటే కష్టమే. వాగు దాటేటప్పుడు చాలా మంది గిరిజనులు గల్లంతయ్యారు. ఈ వాగుపై వంతెన నిర్మిస్తే గిరిజనులకు చాలా ఉపయోగం ఉంటుంది. ప్రభుత్వం వంతెనకు నిధులు మంజూరు చేసి గిరిజనుల కష్టాలు తీర్చాలి.

వంతెన నిర్మిస్తే దూరం తగ్గుతుంది..

కొడిపల్లి ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్, బోర్నపల్లి



వంతెన నిర్మిస్తే రెండు గ్రామాల మధ్య దూరం తగ్గి గిరిజనులకు ప్రయాణ భారం తగ్గుతుంది. వాగులో నీరు వస్తే బోర్నపల్లి నుంచి జగన్నాథ్‌పూర్ వెళ్లాలంటే 40 కిలోమీటర్లు తిరిగి వెళ్లాలి. అదే వంతెన నిర్మిస్తే కేవలం నాలుగు కిలో మీటర్ల దూరంతో జగన్నాథ్‌పూర్ చేరుకోవచ్చు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలి.

ఎస్‌యూ ఫార్మసీ కళాశాల సహాయ ఆచార్యుడు పల్లె క్రాంతిరాజుకు డాక్టరేట్



పల్లె క్రాంతిరాజు

గణేశ్‌నగర్/ఓదెల, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల సహాయ ఆచార్యుడు పల్లె క్రాంతి రాజుకు డాక్టరేట్ పట్టా లభించింది. హైదరాబాదులోని జేఎన్టీయూ ఆచార్యులు జి కృష్ణమోహన్ పర్యవేక్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ మొమోర్డీకా చారన్షియా ఆన్ ఫార్మకొకైనెటిక్స్ అండ్ ఫార్మాకోడైనమిక్స్ ఆఫ్ ఓరల్ హైపో గ్లైసిమిక్ డ్రగ్స్ ఇన్ డయాబెటిక్ ర్యాట్స్' అనే అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా లభించింది. బహిరంగ మౌఖిక పరీ క్షకు ఎక్జామినర్‌గా కాకతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు వై నర్సిం హారెడ్డి హాజరుకాగా క్రాంతి రాజు అన్ని ప్రశ్నలకు ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇచ్చారు. ఈ పరిశోధన మధుమేహ వ్యాధిగ్రస్తుల చికిత్సలో ఎంతగానో తోడ్పడుతుందని ఆచార్య వై నర్సింహా రెడ్డి సంతృప్తిని వ్యక్తం చేస్తూ పీహెచ్‌డీ పట్టా ప్రదానానికి ఆమోదం తెలిపారు. పీహెచ్‌డీ పట్టా పొందిన క్రాంతి రాజును శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య యు ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య యం వరప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై కిషోర్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీశైలం, విశ్వవిద్యాలయ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. క్రాంతి రాజుకు గతంలో చేసిన డయాబెటిస్ పరిశోధనకు గాను ఒక పేటెంట్ కూడా లభించింది. కాగా క్రాంతిరాజు పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఉప్పరపల్లికి చెందిన వ్యక్తి. క్రాంతిరాజుకు డాక్టరేట్ రావడపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

హుజూరాబాద్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ఉపాధ్యాయ పెన్షనర్ల కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. హుజూరాబాద్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరీంనగర్ టౌన్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 20వ డివిజన్ ఆరెపల్లి ఆర్టీసీ కాలనీలో నగరపాలక సంస్థకు చెందిన 63 లక్షల రూపాయల నిధులతో రెండు చోట్ల సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం అభివృద్ధి పనులకు యాదగిరి సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్ తుల రాజేశ్వరి బాలయ్యతో కలిసి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ విలీన గ్రామాలకు డివిజన్‌కు 50 కోట్ల చొప్పున విడుదల చేసి అభివృద్ధి చేసిన తర్వాత కొత్తగా గ్రామాల విలీన ప్రక్రియ చేపట్టాలని కోరారు. నగరపాలక సంస్థకు ప్రతీ సంవత్సరం 100 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జంగిలి సాగర్, డివిజన్ ప్రజలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీ బాత్ వీక్షించిన బీజేపీ నాయకులు

భగత్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రేకుర్తి 19వ డివిజన్‌లో బీజేపీ సీనియర్ నాయకుడు జాడి ఎల్లయ్య ఇంటి వద్ద బీజేపీ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ నిర్వహించిన మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో బండ రాకేష్, రావుల భాస్కరాచారి, జాడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

శంకరపట్నం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కేశవపట్నం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం నిర్వహిస్తున్న సర్వేను తహసీల్దార్ భాస్కర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక సంబంధించి పూర్తి సమాచారంతో సర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మాదిగ దినోత్సవం


మానకొండూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మాదిగలు

సుభాష్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ మాదిగ దినోత్సవాన్ని నగరంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుంచి చేసిన పోరాటానికి ప్రతిఫలంగా సుప్రీంకోర్టు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేపట్టడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా త్వరగా ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరామన్నారు. కార్యక్రమంలో గొర్రె రాజయ్య మాదిగ, కవ్వంపల్లి రాములు మాదిగ, సముద్రాల అజయ్ మాదిగ, గోష్కి శంకర్, వడ్లూరి లచ్చన్న, సంపత్ అశోక్, దేవేందర్, సుద్దాల లక్ష్మణ్, ఉప్పరి రామస్వామి, కొమ్మల రాజమల్లు, గజ్జెల ఆనందరావు, జింక మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: ప్రపంచ మాదిగ దినోత్సవం సందర్భంగా హుజూరాబాద్ పట్టణంలో మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రత్నం, సుమన్, మల్లయ్య, సమ్మయ్య, ప్రకాష్, ప్రభాకర్, శేఖర్, సతీష్, రాజేశ్వర్, సారయ్య, మల్లేష్, రవీందర్, కమలాకర్ పాల్గొన్నారు.

మానకొండూర్: మానకొండూర్‌లో మాదిగ దండోర జెండాను ఆవిష్కరించారు. చెరువుకట్ట బస్టాండ్ నుంచి తూర్పు దర్వాజ బస్టాండ్ వద్ద గల బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కోండ్ర సంపత్, గసిగంటి సంపత్, రొడ్డ అంజయ్య, రామగిరి అంజయ్య, కోండ్ర వెంకట్‌స్వామి, బాబు, సునీల్, శ్రీనివాస్, రాజమల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం

- టీయూడబ్ల్యూజే జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్


మాట్లాడుతున్న జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్

సుభాష్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సంవత్సర కాలంగా కరీంనగర్, హుజూరాబాద్ జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల స్థలాలపై నెలకొన్న సమస్య పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ అన్నారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమస్య పరిష్కారం కోసం జిల్లా శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్, అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్రశేఖర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు జానంపేట మారుతిస్వామి, జిల్లా కోశాధికారి గాజుల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఎండీ షుకూర్, ఏ శైలేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

● **నామినేటెడ్ నియామకాలు...**

ఉపాధ్యక్షులుగా ఎన్ భరణికుమార్ (హుజూరాబాద్), కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులుగా సంబోజి శేఖర్(చొప్పదండి), ఎండీ మునీర్(వీణవంక), జి స్వామి(శంకరపట్నం), జి కేశవరెడ్డి, ఎండీ అస్గర్ హుస్సేన్, మహ్మద్ అఫ్జల్ పాషా, పి సదానందం (కరీంనగర్), వేల్పుల సునీల్ కుమార్(హుజూరాబాద్)లను నియమించారు.

● **అనుబంధ కమిటీలు..**

దాడుల నివారణ కమిటీ కన్వీనర్‌గా శ్రీరాం రవీందర్(గంగాధర), సభ్యులుగా సీహెచ్ సత్యరాజ్ (హుజూరాబాద్), జేరిపోతుల వెంకటస్వామి (చిగురుమామిడి), నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్‌గా ఎంఏ అసద్, సభ్యులుగా కోట సృజన్‌కుమార్ (తిమ్మాపూర్), జె సుమ(కరీంనగర్), జర్నలిస్టుల సంక్షేమ కమిటీ కన్వీనర్‌గా తోడేటి తిరుపతి(కరీంనగర్), సభ్యులుగా రామగిరి విష్ణుమూర్తి(మానకొండూర్), అల్లాడి శ్రీనివాస్(కరీంనగర్), స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కమిటీ కన్వీనర్‌గా వడ్లకొండ సదానందం(కరీంనగర్), సభ్యులుగా బి భాస్కర్(ఇల్లందకుంట), బొడ్డు శ్రీనివాస్‌ను నియమించారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

వీణవంక, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గెలుపోటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్-యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షాట్‌పుట్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, చెన్నమాధువని నరసింహరాజు, సీనియర్ క్రీడాకారుడు కన్న రమేశ్, యువ చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షుడు కర్రె నాని, రాయనవేని తిరుపతి, దూలం నరేష్, నల్లవెల్లి శంకర్, కిరణ్,దూలం సురేష్, ప్రశాంత్, రాము, అనిల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహాసభలో వ్యాసాల ప్రదర్శన


వ్యాసం చదువుతున్న అశ్విని

హుజూరాబాద్‌రూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఎం అశ్విని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభలో తన వ్యాసాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సభ వేదికపై తను వ్యాసాలను ప్రదర్శించగా సభికులు అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి రమణ, మండలి బుద్ధ ప్రసాద్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అశ్వినిని శాలువాతో సత్కరించారు.

క్రీడల హబ్‌గా జిల్లా..

(5వ పేజీ తరువాయి)

ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చేందుకు కలెక్టర్ టెండర్లను పిలిచారు. ఈ టెండర్ల ప్రక్రియ జిల్లాలో వివాదాస్పదంగా మారింది. పలు క్రీడా సంఘాలు, విద్యార్థి సంఘాలు ఈ టెండర్లప్రక్రియను వ్యతిరేకించాయి. చివరకు ఎవరూ టెండర్ వేయకపోవడంతో ఈ వివాదం సద్దుమణిగింది.

● **ఘనంగా సీఎం కప్ పోటీలు...**

జిల్లా యువజన క్రీడాశాఖల ఆధ్వర్యంలో జిల్లాలో ఈ సంవత్సరం సీఎం క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్థాయిలో ఆరు క్రీడాంశాల్లో, మండల స్థాయిలో ఆరు క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారు. మండలాల్లో ప్రతిభచాటిన క్రీడాకారులతో కూడిన జట్లు జిల్లాస్థాయిలో పాల్గొన్నాయి. జిల్లాస్థాయిలో దాదాపు 27 క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారు.

● **నియామకాలు**

- స్విమ్మింగ్ కోచ్ వి శ్రీనివాస్‌గౌడ్ డీవైఎస్‌వోగా ఆగస్టు 22న పదవీ బాధ్యతలు చేపట్టారు. జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు బి వేణుగోపాల్ పదవీ బాధ్యతలను స్వీకరించారు.
- ఒలింపిక్ సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడిగా సిలివేరి మహేందర్ ఎన్నికయ్యారు.

కఫిసా జాతీయస్థాయి గుర్తింపు పొందడం గర్వకారణం


సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, అతిథులు

కరీంనగర్ కల్చరల్, డిసెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ ఫిలిం సొసైటీ (కఫిసా) జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అన్నారు. ఆదివారం ఫిలింభవన్‌లో జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1977 నుంచి 47 సంవత్సరాలుగా అప్రతిహతంగా కొనసాగుతున్న ఫిలిం సొసైటీ కార్యక్రమాల వెనుక అనేక మంది సామాజిక చింతనాపరుల కృషి ఉందని అన్నారు. అనంతరం కఫిసా అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ సభ్యుల సూచన మేరకు ఫిలిం అప్రిసియేషన్ కోర్సు నిర్వహిస్తామన్నారు. 2025 సంవత్సరానికి గాను కార్యవర్గాన్ని పీఎస్ రవీంద్ర, వరాల మహేశ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

● **అధ్యక్ష కార్యదర్శులుగా పొన్నం రవిచంద్ర, లక్ష్మీగౌతమ్**


పొన్నం రవిచంద్ర


కె లక్ష్మీగౌతమ్

సమావేశ అనంతరం జరిగిన ఎన్నికల్లో 2025 సంవత్సరానికి అధ్యక్షుడిగా ఏడోసారి పొన్నం రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కోల రామచంద్రారెడ్డి, సయ్యద్ ముజాఫర్, కార్యదర్శిగా కె లక్ష్మీగౌతమ్, కోశాధికారిగా చెన్న అనిల్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కొమురవెల్లి వెంకటేశం, తొడుపునూరి దశరథం, కార్యవర్గ సభ్యులుగా ఆర్ వేంకటేశ్వరరావు, గాజోజు నాగభూషణం, అన్నవరం దేవేందర్, టి అశోకరావు, నార్ల చంద్రమౌళి, మాడిశెట్టి గోపాల్, మునిపెల్లి ఫణిత, కందుకూరి అంజయ్య, రుద్ర శంకరయ్య, ఇనుగుర్తి రమేశ్, శ్రీమంతుల సదాశ్రీ, చింత సురేశ్, రాచకొండ చక్రధర్, వి లక్ష్మణకుమార్, ఓపి రఘురాం ఎన్నికయ్యారు. సలహాదారులుగా నారదాసు లక్ష్మణరావు, జీవి శ్యాంప్రసాద్‌లాల్, వరాల మహేశ్ వ్యవహరించనున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్వహణలో భాగంగా సోమవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్, టూ ఏడిఈలు పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎం లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ కాలనీ, మెహర్‌నగర్, రెడ్డి ఫంక్షన్ హాల్, సీతారాంపూర్ బోర్డు ప్రాంతం, డీ మార్ట్ ప్రాంతం, వావిలాలపల్లి, తేజ పాఠశాల ప్రాంతం, శాతవాహన విశ్వవిద్యాలయ ప్రాంతం, శ్రీరాంనగర్ ఏరియా, సలంపుర ఏరియా, కొత్త యశ్వడ, ఆదిత్యనగర్, విద్యానగర్ వెంకటేశ్వర కమాన్ ప్రాంతం, విజయదుర్గా కాలనీ, ఆర్టీసీ వర్క్‌షాప్ వెనుక వైపు ఏరియా, రత్నం పాఠశాల ప్రాంతం, విద్యానగర్, హిందూపుర కాలనీ, ఎస్ఆర్ఆర్ కళాశాల, వావిలాలపల్లి ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

● కరీంనగర్ రూరల్ ప్రాంతంలో వావిలాలపల్లి సబ్‌స్టేషన్ నిర్వహణలో భాగంగా సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రూరల్ ఏడీఈ గాదం రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఖాజీపూర్, ఆసిఫ్‌నగర్, సాయినగర్, బావుపేట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నాగునూర్, బద్దిపల్లి, శాతవాహన వరకు, కమాన్‌పూర్, శ్రీరాంనగర్ కాలనీ, మల్కాపూర్, లక్ష్మీపూర్, నాగునూర్, వల్లంపహాడ్, ప్రతిమ హాస్పిటల్, తీగలగుట్టపల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఫీజురాయితీ కోసం 'శ్రీచైతన్య' స్కాలర్‌షిప్ టెస్ట్


స్కాలర్‌షిప్ టెస్ట్‌ను పరిశీలిస్తున్న ఎం రమేశ్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా 100శాతం వరకు ఫీజు రాయితీతో కూడిన విద్యను అందించేందుకు శ్రీచైతన్య ఐఐటీ, జేఈఈ అండ్ నీట్ అకాడమీలో శ్రీచైతన్య స్కాలర్‌షిప్ టెస్-24ను నిర్వహించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ఎం రమేశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతిభ, ఆర్థిక స్థోమతసరిగా లేని పేద విద్యార్థులకు ఐఐటీ-జేఈఈ మెయిన్స్, నీట్, ఎప్‌సెట్ శిక్షణతో పాటు ఇంటర్ విద్యను కార్పొరేట్ స్థాయిలో అందించాలనే ఉద్దేశంతో తమ విద్యాసంస్థల ద్వారా స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించామన్నారు. ఈ పరీక్షకు 2,403 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 100శాతం వరకు ఫీజు రాయితీ ఇస్తామని ప్రకటించారు. దీనితోపాటు ఆయా పాఠశాలల యాజమాన్యాన్ని కూడా సన్మానిస్తామని చెప్పారు. మొదటి బహుమతిగా ల్యాప్‌టాప్, 2,3,4,5 బహుమతులకు ట్యాబ్స్, రివార్డులను కూడా అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

వింధ్యావాలీలో వింటర్ ఫెస్ట్-2024

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని మెహర్‌నగర్ వింధ్యావాలీ ఉన్నత పాఠశాలలో ఆదివారం వింటర్ ఫెస్ట్-2024 పేరుతో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ అలరించగా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని వింధ్యావాలీ పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను, తెలంగాణ వంటకాలను, వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలని సత్‌సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వింటర్ ఫెస్ట్‌లో విద్యార్థుల నృత్యాలు, నాటకాలు, మెహందీ, స్కేరీ హౌజ్, తల్లిదండ్రుల ర్యాంపు వాక్ అలరించాయి. తెలంగాణ వంటకాలలో భాగంగా విద్యార్థులు సర్వపిండి, బొబ్బట్లు, చికెన్ బిర్యానీ, చికెన్ రాగిసంకటి, స్వీట్లు, లస్సీ, తదితరాలను వండి ప్రదర్శించి అందరిని మెప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


వింటర్ ఫెస్టును ప్రారంభిస్తున్న వింధ్యా వ్యాలీ పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు, పక్కన వైస్‌చైర్మన్ పృథ్వీరావు, ప్రిన్సిపాల్ ప్రశాంత్

అలరించిన 'అల్ఫోర్స్' వార్షికోత్సవం


జ్యోతిప్రజ్వలన చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి

భగత్‌నగర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆదివారం స్పెక్ట్రమ్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తుమల్లేశం, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి వేడుకలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులకు వేడుకలతో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడంతో పాటు, విజయ అవకాశాలను మెరుగు పర్చుకోవడానికి దోహదం చేస్తాయన్నారు. కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాట్లాడుతూ విద్యార్థులు రోజువారీ కార్యక్రమాలలో సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించి వాటిల్లో పాల్గొనే వారికి గుర్తింపు ఇవ్వాలన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థలో పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అన్నివిధాలుగా అవకాశాలు కల్పించి నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ అందిస్తున్నామన్నారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హుజూరాబాద్: పట్టణానికి చెందిన కుడికాల సాయి తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యాడు.

శంకరపట్నం సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భం గా మండలంలోని కొత్తగట్టులో పార్టీ జెండాను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిన అశోక్ ఆవిష్కరించారు.

గంగాధర: అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులు కమీషన్లు దండుకున్నారని టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ జిల్లా కో ఆర్డినేటర్ మ్యాక వినోద్ ఆరోపించారు. గంగాధరలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గొలపు కొమురయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బుర్ర గంగయ్య, కోశాధికారిగా ఏపూరి పరుశరాములు, డైరెక్టర్లుగా నేరేళ్ల తిరుపతి, పొన్నం లింగుస్వామి, కాసారపు బుచ్చి రాములు, నేరేళ్ల తిరుపతి, తాళ్లపల్లి మల్లయ్య, శేఖర్ ఎన్నికయ్యారు.

- రామడుగు మండలం రుద్రారం గ్రామ బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఓరుగంటి మహేష్ ఎన్నికయ్యారు.

జమ్మికుంట రూరల్: జమ్మికుంట పట్టణానికి చెందిన డాక్టర్ జీడి అంకూస్ మృతి చెందగా కుటుంబ సభ్యులు ఆయన కళ్లను దానం చేశారు.

కరీంనగర్ రూరల్: కరీంనగర్ శివారు తీగలగుట్టపల్లి పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ప్రమాదవశాత్తు జంగపల్లి శంకర్ రేకుల షెడ్ దగ్ధం కాగా కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ నిత్యవసర వస్తువులు, విద్యుత్ సామగ్రిని అందించారు.

- మాస శివరాత్రి సందర్భంగా కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని దుర్గాభవాని దేవాలయంలో ఆదివారం బోలా శంకరుడై సుందరేశ్వర స్వామి వారలకు విశేష అభిషేకం, ఫల పంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

- నగర శివారులోని బొమ్మకల్ బైపాస్ రోడ్‌లో లారీ అసోసియేషన్ కార్యాలయంలో కరీంనగర్ పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా రేగొండ కిషన్, కార్యదర్శిగా మహ్మద్ అబ్దుల్ సలీం సాజీద్, కోశాధికారిగా మిన్ హజ్, ఉపాధక్షులుగా ఖాజా యూసుఫోద్దీన్, షేక్ సర్వర్, జాయింట్ సెక్రటరీలుగా మతీన్ బిన్‌అలీ, మీర్జా వసి ఉల్లాబేగ్, కనక రాజు ఎన్నికయ్యారు.

కరీంనగర్ టౌన్: స్థానిక హనుమాన్‌నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో ఆదివారం యూలో టెక్కి, రోబోటిక్స్ ప్రాజెక్టుల ప్రదర్శన విజయవంతంగా జరిగినట్లు పాఠశాల కరస్పాండెంట్ జంగా సునీతమనోహర్‌రెడ్డి తెలిపారు.

సైదాపూర్: మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆదివారం పరామర్శించారు.